www.ninadam.co.in
నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 19-4- 2024
తెలంగాణ ప్రాంతీయం
పేజీలు : 08

## కేసీఆర్ చేతుల మీదుగా కొప్పుల ఈశ్వర్‌కు 'బి' ఫాం



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 18(నినాదం న్యూస్):** తెలంగాణ భవన్‌లో గురువారం బీఆర్ఎస్ అభ్యర్థులకు బీఫాం లను అంద జేశారు. పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కేసీఆర్ చేతుల మీదుగా' బి' ఫామ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్. జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే లు దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధుకర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, కోలేటి దామోదర్ గుప్తా, రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, చిరుమల్ల రాకేష్, గంట రాములు పాల్గొన్నారు.

# మతతత్వ బిజెపిని గద్దె దించాలి

- బిజెపి గెలిస్తే రాజ్యాంగానికి పెను ప్రమాదం
- రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ
- నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కోదాడ,ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** మతతత్వ బిజెపి పార్టీని గద్దె దించాలని, లేకపోతే పొరపాటున బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగానికి పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని, కోదాడ పట్టణంలోని విజ్ఞులు ,మేధావులు, విద్యావంతులు, వివిధ సంఘాల నాయకులు, మద్దతు ఇస్తున్న సిపిఐ ,సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభ్యర్థించారు. గురువారం కోదాడ పట్టణంలోని దేగబాబు ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో భాగంగా నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డిని నాయకులకు కార్యకర్తలకు పరిచయం చేస్తూ మన నలగొండ ఎంపీ అభ్యర్థిని మనం భారీ మెజార్టీతో గెలిపించుకోవాలంటు నినాదాలు చేయించారు. అనంతరం ఆయన వేదికపై ఉన్న ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. కోదాడలో నా సతీమణి పద్మావతికి 58 వేల మెజార్టీ ఇచ్చి రాష్ట్రంలోనే చారిత్రాత్మకమైన గెలుపును

➢ మిగతా 2వ పేజిలో..

### కరీంనగర్ పార్లమెంటు బరిలో ముగ్గురు హేమ హేమీలు

# గెలుపెవరిది ?

- గెలుపు పై ఎవరి ధీమా వారిదే
- గెలిచే అవకాశాలు ఉన్న కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ గండం
- అనూహ్యంగా పుంజుకుంటున్న బిజెపి
- టిఆర్ఎస్ నాయకుల చూపు కాంగ్రెస్ వైపు
- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో పెరుగుతున్న అసంతృప్తి
- రోజురోజుకు పార్టీకి దూరమవుతున్న క్యాడర్
- ప్రచారంపై ప్రభావం చూపుతున్న ఎండలు




**కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ బిజెపి ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ కుమార్ పక్కా ప్రణాళిక ప్రకారం ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆనవాయితీ ప్రకారం అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును నామినేషన్లకు రెండు రోజుల ముందు ప్రకటించింది. ఇప్పటివరకు అంతా బాగానే ఉన్నా ఇకపైన జరగబోయే పరిస్థితులు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కనబడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి కరీంనగర్ పార్లమెంటు పరిధిలో గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ కార్యకర్తల్లో నిరుత్సాహం క్యాడర్ లో అసంతృప్తి కాంగ్రెస్ పార్టీ కి తలనొప్పిగా మారింది. ప్రచారంలో మూడు పార్టీలకు ఎండలు ఇబ్బందిగా మారుతున్నాయి...ఎండ తీవ్రతకు భయపడి ప్రచారానికి దూరంగా ఉంటున్న యువకులు నాయకులు మహిళలు.

➢ మిగతా 2వ పేజిలో..

### ఎన్నికల వేళా అసౌకర్యం కలుగకుండా

# పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

### జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)** మే13వ తేదీన జరుగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ రోజున ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బి రాహుల్ అన్నారు. గురువారం బెల్లంపల్లి, తాండూరు మండలాల పరిధిలో ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న పోలింగ్ కేంద్రాల మార్పు ప్రక్రియను ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారత ఎన్నికల సంఘం ఆదేశాల

➢ మిగతా 2వ పేజిలో..

# అక్రమంగా మట్టి తరలింపు

- ప్రైవేట్ నిర్మాణాలకు ప్రభుత్వ అనుమతులున్న లారీల్లో
- రోడ్డు పనుల బోర్డులతో లారీల్లో అర్ధరాత్రి మట్టి తరలింపులు




**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాసిపేట మండల పరిధిలో జాతీయ రహదారి సమీపంలో నిర్మించబోతున్న ఓ ప్రైవేటు నిర్మాణానికి రహదారులు భవనాల శాఖ అనుమతులు అని బోర్డులు కలిగి ఉన్న లారీలలో అర్ధరాత్రి వేళల్లో మట్టి తరలింపులు చేపడుతున్నారు. ఇదేమిటని ఎవరైనా వారిని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడడమే కాకుండా అన్ని అనుమతులు ఉన్నాయి అక్కడికి వచ్చి చూసుకోండి అంటు బెదిరిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మరి అనుమతులు ఉంటే పగటి వేల ఆ నిర్మాణాలకు మట్టి తరలించాలి కాని ఇలా అర్ధరాత్రి వేళలో దొంగతనంగా ప్రభుత్వ అనుమతులు ఉన్న లారీలలో మట్టి తరలించడం ఏమిట ని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ మట్టి తరలింపులలో జిల్లా స్థాయిలో ప్రభుత్వ అధికారుల హస్తం ఉన్నట్లు సమాచారం. చిన్న చిన్న ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తేనే రెవెన్యూ అధికారులు పట్టుకొని వేల రూపాయలు జరిమానాలు వేస్తుంటారు. అదే పదుల సంఖ్యలో లారీల్లో యదేచ్ఛగా మట్టి తరలిస్తున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటం మండల ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఓ అధికారి అనుమతులు ఉన్నాయంటారు. మరొక అధికారి ఈ విషయం తమ పరిధిలో లేదని చెబుతున్నారు. వీటన్నింటిని గమనిస్తుంటే అక్రమంగా మట్టి తరలిస్తు సొమ్ము చేసుకుంటున్న సదరు కాంట్రాక్టర్‌కు

➢ మిగతా 2వ పేజిలో..

# అక్రమంగా మట్టి తరలింపు

మామూలు ముడుతుండడంతోనే వదిలేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమౌ తున్నాయి. మందమర్రి ఏరియాలోని కెకె-2 ఒసి గనికి సంబంధించిన మట్టిని ఓ కాంట్రాక్టర్ పెద్దపల్లి పరిధిలో నిర్మాణం అవుతున్న ఓ ప్రైవేట్ సంస్థకు తరలిస్తున్నారు. గత 2రోజులుగా లారీలలో మట్టిని తరలిస్తు సొమ్ము చేసుకుం టున్నారు. నిబంధనల ప్రకారం ముందుగా క్యూబిక్ మీటర్ ఆధారంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అనుమతులు తీసుకోవాలి, అదేవి ధంగా మైనింగ్ శాఖకు రాయల్టి కట్టిన అనంతరమే మట్టిని తరలించాలని నిబంధనలు చెబుతున్నాయి. అనుమతులు ఉన్నాయని ఒకరు... లేవంటున్న మరొక అధికారి... ఒసి గనుల నుండి సంబంధిత కాంట్రాక్టర్లు మట్టి ఇవ్వొద్దనే నిబంధనలు ఉన్నాయి.కానీ కెకె2 ఓసి కాంట్రాక్టర్ లు మాత్రం సంబంధిత సింగరేణి అధికారుల అండతో అక్రమంగా మట్టి తరలిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.ఓసి గనుల నుండి మట్టి తీసుకెళ్లడం ద్వారా మైనింగ్ శాఖ అధికారులకు క్యూబిక్ మీటర్లు అంచనా వేయడం వీలుకాదు.ఇవన్ని పక్కనబెట్టి అక్రమంగా మట్టిని తరలిస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.ఈ విషయమై ఓసి గని ప్రాజెక్టు అధికారిని,అదేవిధంగా మైనింగ్ ఎడి లను వివరాలు అడగడానికి ప్రయత్నించగా వారు అందుబాటులో లేకపోవడం ఫోన్లు లేకపోవడం గమనార్హం.సామాన్య ప్రజలు ఇల్లు నిర్మించుకుంటే మట్టి తరలించడానికి ఎన్నో అడ్డంకులు,అనుమతులు కావాలని చెప్పే అధికారులకు ఇలా అర్థరాత్రి అక్రమ మట్టి తరలింపులు కనిపించడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఇంత భారీ మొత్తంలో అక్రమంగా మట్టి తరలిస్తు సొమ్ము చేసుకుంటున్న వ్యవహారంపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మతతత్వ బిజెపిని గద్దె దించాలి

అందించిన కోదాడకు రాష్ట్రంలోనే గొప్ప అభివృద్ధి చేసి చూపిస్తానని, ఈ ఉత్తమన్నగా మీకు మాటిస్తున్నానంటూ భావోద్వేగంగా మాట్లాడారు. దేశంలోనే నలగొండ జిల్లాకు ప్రత్యేకమైన స్థానం ఉందని, ఈ ప్రాంతం నుండి అనేకమంది దేశం పార్లమెంటులో తమ గళం వినిపించారని ఆ అవకాశం నాకు కూడా మీరు కల్పించారని, ఈసారి నా తమ్ముడు రఘువీర్ రెడ్డికి ఆ అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పార్టీని నమ్ముకుని పార్టీ కోసం తమ చమటను రక్తాన్ని ధారపోసిన ప్రతి నాయకుడిని కార్యకర్తను గుర్తుచుకొని వారికి పార్టీలో సమ ప్రాధాన్యతను కల్పిస్తూ, పదవులు ఇచ్చి వారి ఎదుగుదలకు ద్రోహదపడుతానన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే - బ్రతకండి బ్రతికించండి అనే సిద్ధాంతం గల పార్టీ్ న అని, కాంగ్రెస్ పార్టీలో అందరికీ మంచి - జరుగుతుందని ఇతర పార్టీల ఒంటెద్దు పోకడ ఉండదని అన్నారు. ప్రజలకు మంచి చేయడానికి రాజకీయాల్లో మార్పు రావాలని, గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో వ్యవస్థను పాడుచేసి ఐఎఎస్, - ఐపీఎస్ అధికారులు లంచాలకు నాంది - పలుకారని, అలాంటి తప్పులు కాంగ్రెస్ పార్టీ 5 హయాంలో చెల్లవన్నారు. అనంతరం ఇతర పార్టీల నాయకులను పార్టీ కండువా కప్పి ఉత్తంకుమార్ రెడ్డి ,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ హెూంమంత్రి జానారెడ్డి,



స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, సీనియర్ నాయకులు బాబు ముత్తవరపు పాండురంగారావు జడ్పిటిసి కృష్ణకుమారి వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కౌన్సిలర్లు పలు మండలాల మండల పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు గ్రామ శాఖల అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంటు బరిలో ముగ్గురు హేమ హేమీలు

# గెలుపెవరిది ?

**క్యాడర్ అసంతృప్తితో కాంగ్రెస్ కి ముప్పు:** గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ గత అధికార పార్టీలు ఎన్ని రకాలుగా ప్రలోభాలకు గురిచేసినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా కష్టపడి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలు పార్టీ అధికారంలోకి రాగానే మా భవిష్యత్తు బాగుంటుందని తమకు అండగా పార్టీ ఉంటుంది అనే ధైర్యంతో సంతోషంతో ఉన్నారు. కానీ వారి ధైర్యం వారి సంతోషం మూడు రోజుల ముచ్చట గా మిగిలిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మాకు న్యాయం జరుగుతుంది అని కోటి ఆశలతో ఉన్న కార్యకర్తల్లో నిరాశ మొదలైంది.. అందుకు కారణం ఇతర పార్టీల నాయకులను అవసరం ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడమే ఇందుకు కారణంగా కార్యకర్తలు చర్చిస్తున్నారు...10 సంవత్సరాలు పార్టీ జెండాలు గుండెపై పెట్టుకుని పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తించకుండా గతంలో టిఆర్ఎస్ పార్టీలో అన్ని రకాల ఆర్థికంగా పదవులను అనుభవించిన నాయకులను తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం పది సంవత్సరాలుగా పార్టీ జెండా మోసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు... గతంలో వాళ్ళ పెత్తనమే ఇప్పుడు వాళ్ల పెత్తనమే అంటూ నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు... అప్పటి అధికార పార్టీలో ఉన్నప్పుడు అక్రమంగా ఎడాపెడా డబ్బులు సంపాదించుకొని అక్రమ ఆస్తులు కూడా పెట్టుకున్న నాయకులు వాటిని కాపాడుకోవడానికి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ కార్యకర్తలను డామినేట్ చేయడాన్ని నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు... ఇది కరీంనగర్ పార్లమెంటు లోని ఏడు నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి కనబడుతుంది. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి గెలుపు కష్టతరం కానుందని చర్చ నడుస్తోంది... కాంగ్రెస్ పార్టీలోకి ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవడంతో కాంగ్రెస్ పార్టీకి జెండా మోసిన కార్యకర్తలు మాత్రం దూరమవుతున్నారు.. ఎవరితో మా బాధ చెప్పినా పట్టించుకునేవారు లేరని మౌనంగానే మా సత్తాను ఓటు రూపంలో చూపెడతామని కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలు నాయకులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో హుజురాబాద్ చొప్పదండి సిరిసిల్ల నియోజకవర్గాల్లో కార్యకర్తలు నిరాశ చెందుతున్నారు...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ జీవితాలు బాగుపడతాయని పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అధిష్టానం అనుసరిస్తున్న తీరుతో వారు ఆందోళనకు గురవుతున్నారు.అంతేకాక గడిచిన 120రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పై కూడా రైతులు, ప్రజలు అసంతృప్తి తో ఉండగా ఇప్పటికైన అధిష్టానం ఆలోచించి తమ సొంత క్యాడర్ ని కాపాడుకోకపోతే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రి రాష్ట్ర నాయకత్వం ఈ విషయంపై నిఘా సంస్థల ద్వారా పార్టీ పరిస్థితిని పార్టీలోని కార్యకర్తల పరిస్థితిని తెలుసుకొని ముందుకు సాగాలని వారు అంటున్నారు... కార్యకర్తలను పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పకుండా వస్తుందని విశ్లేషకులు చర్చిస్తున్నారు...

## ఎన్నికల వేళా అసౌకర్యం కలుగకుండా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

మేరకు జిల్లాలోని తాండూరు మండలంలో గల128,129 పోలింగ్ కేంద్రాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి కిష్టంపేటలోని విద్యాభారతి ఉన్నత పాఠశాలకు,136వ పోలింగ్ కేంద్రాన్ని కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నుండి రాజీవ్ నగర్ లోని గ్రామపంచాయతీ కార్యాలయానికి మార్చినట్లు ఆయన తెలిపారు.బెల్లంపల్లి మండలంలోని 96పోలింగ్ కేంద్రాన్ని కాళోజి శాఖ గ్రంథాలయం నుండి భవిత డిగ్రీ కళాశాలకు,ఆకెనపల్లిలోని 36పోలింగ్ కేంద్రాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకెనపల్లి నుండి నేతకానివాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు మార్చినట్లు ఆయన తెలిపారు.మే13న జరుగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ రోజున వయస్సు అర్హత కలిగి ఉండి ఓటరు జాబితాలో వివరాలు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ క్రమంలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, టెంట్ లు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఆయన వెంట తాహసిల్దార్ కెవై ప్రసాద్,సిఐ లు దేవయ్య, కుమారస్వామి, డిప్యూటీ తాహసిల్దార్లు వి వి ఆర్ కె డి ప్రసాద్,భోజన్న,మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## నాగర్ కర్నూల్‌లో మొదటి ఎంపీ నామినేషన్ దాఖలు



**మహేశ్వరం, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపి పార్టీ తరపున రిటర్నింగ్ ఆఫీసర్ కు నామినేషన్ సమర్పించిన అభ్యర్థి భరత్ ప్రసాద్ పోతుగంటి ఈ కార్యక్రమంలో ఎంపీ పోతుగంటి రాములు గారు, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి గారు, జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రావు గారు, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ జక్కు రఘునందన్ రెడ్డి గారు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈవీఎంల తరలింపు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 ( నినాదం న్యూస్)** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో భాగంగా అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈవీఎం లు తరలించామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఈవీఎం ల తరలింపు ప్రక్రియను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక బిఎస్ లత తో కలిసి పరిశీలించారు . ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు వేణుమాధవ్, సూర్యనారాయణ శ్రీనివాస్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు తాహసిల్దారులు సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**చింతపల్లి, ఏప్రిల్ 18(నినాదం న్యూస్)** మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన జక్కుల రాములు ,పద్మ ల కుమారుడు జక్కుల సైదులు యాదవ్, రాధిక వివాహ వేడుకల్లో మండల కాంగ్రెసు పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ లు కాయితి జితేందర్ రెడ్డి ,దాసరి శ్రీనివాస్ యాదవ్ లు గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో ఉడుత లింగయ్య,నిమ్మల రాజశేఖర్ రెడ్డి, దాసరి మల్లేష్ యాదవ్,దాసరి శ్రీను,బొడ్డు లాలయ్య,కాయితి అంజి రెడ్డి,నవీన్,శివ,మర్రు మీనా రావు,కొరివి యాదగిరి,కల్లు శ్రీను,ఈదమోని శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# సిబిఎస్ఈ పేరుతో మోసం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం

## పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



**జమ్మికుంట ఏప్రిల్ 18:(నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని ప్రయివేటు పాఠశాలల యజమాన్యం సిబిఎస్ఈ పేరుతో ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తు విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్న మండల,జిల్లా విద్యాశాఖ ఆధికారులు పట్టించుకోవడంలేదని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం అన్నారు. ఈ సందర్భంగా గట్టు సాయిరాం మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం తమకు ఇష్టం వచ్చినట్లు నాయకుల అండ ఉందని చెప్పుకుంటూ చెలరేగిపోతున్నారనీ ఆరోపించారు. ఒక పక్క 2023-2024 సంవత్సర ఫలితాలు వెలువడక ముందే ఐఐటి, సిబిఎస్ఈ ఓరియెంటెడ్ అని అడ్మిషన్ల దందాను ప్రారంభించారనీ తెలిపారు. మన దేశం లో విద్య వైద్యం ఈ రెండింటితో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కొంతమంది ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆకర్షిస్తూ మోసానికి పాల్పడుతున్నారని తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఆ తల్లిదండ్రులు అప్పులు తెచ్చి చదివించాలని కోరికతో వారికి ఫీజులు కట్టలేక నరకయాతన అనుభవిస్తున్నారని అయన అన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నిబంధనలు తుంగలో తొక్కి విద్యార్థుల వద్ద వేల రూపాయలల్లో ఫీజులు వసూలు చేస్తున్నారనీ అన్నారు. మన కరీంనగర్ జిల్లాలో ఇప్పటి వరకు సిబిఎస్ఈ పరిమిషన్ ఉన్న పాఠశాలలు 27 మాత్రమే ఉన్నాయని అందులో మన జమ్మికుంట పాఠశాలలల్లో శ్రీ కాకతీయ పాఠశాల ఒకటి తప్ప ఇంకా ఏ పాఠశాలలకు కూడా సీబీఎస్ఈ పర్మిషన్ రాలేదన్నారు. ఎవరైనా విద్యార్థుల తల్లిదండ్రులు సీబీఎస్ఈ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించే ముందు స్టేట్ స్కూల్స్ వాళ్ళు సీబీఎస్ఈ పేరుతో అడ్మిషన్లు చేసుకుంటే వారి యొక్క సిబిఎస్ఈ పరిమిషన్ లెటర్ ఇవ్వమని అడగండి అని ఆయన అన్నారు. చెమటోడ్చి కష్టపడి పని చేసి రేపటి భవిష్యత్తులో మా పిల్లలు మాలాగా కష్టపడకూడదనే ఉదేశ్యంతో ఒక మంచి స్థానంలో ఉండాలని చదువులు చదవిపిస్తుంటే ఎన్నో కలలుగన్న తల్లిదండ్రుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని అనుమతి లేకున్నా సీబీఎస్ఈ ఐఐటి ఫౌండేషన్ అంటూ తోకలు తగిలించుకుని దోచుకు తింటున్న యజమాన్యాలపై వెంటనే జమ్మికుంట విద్యాధికారి, జిల్లా విద్యాధికారి, జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని ఆ ఉద్యమాలలో ఎలాంటి సంఘటనలు జరిగిన అది ప్రభుత్వ వైఫల్యమే అవుతుందని ఆయన అన్నారు.

# ఉచితాలు కాదు చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కావాలి

## బీసీ సంక్షేమ సంఘం డిమాండ్




**కరీంనగర్, ఏప్రిల్ 18(నినాదం న్యూస్ ):** దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజలకు ఉచితాలు ఇవ్వడం కాదు చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలుకు చట్టం చేస్తామని హామి ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు కోరారు. గురువారం కరీంనగర్ లోని జ్యోతి నగర్ లోని బీసీ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి దుంపటపల్లి మురళీ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ దేశంలోని 70 కోట్ల మంది బీసీల ఆకాంక్షలను ప్రతి జాతీయ పార్టీ పరిగణనలోకి తీసుకొని వారి మ్యానిఫెస్టోలో చేర్చాలని కోరారు. బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో బీసీ ల ఊసే ఎత్తక పోవడం ఆ పార్టీకి బిసిలపై ఉన్న వ్యతిరేక వైఖరికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో బీసీలకు చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించే డిమాండ్ చేర్చక పోతే ఆ పార్టీ కూడా బీసీల వ్యతిరేకమని ఎన్నికల్లో ఆ పార్టీ నీ కూడా బీసీలు బొంద పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కరీంనగర్ జిల్లాలోనీ బీసీ ఆల్ ఇండియా సేవా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గా చెప్పుకునే వ్యక్తి బీసీ ఉద్యమకారులను కించపరిచే విధంగా మాట్లాడడం మానుకోవాలని లేని పక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషిని , సరోజన , మనోజ్ కుమార్, మెరుగు రవి తదితరులు పాల్గొన్నారు

# అంజన్న భక్తుల కాల్లు కాలకుండా ఉండడం కోసం రోడ్డు మీద గడ్డి వేసిన భక్తుడు



**మల్యాల ఏప్రిల్ 18( నినాదం న్యూస్)** హనుమాన్ చిన్న జన్మదినం సమీపిస్తుండడంతో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానానికి నిత్యం వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు వస్తున్నారు. అయితే అర్ధమండల దీక్ష, మండల దీక్ష తీసుకున్న భక్తులు పాదయాత్రగా కొండగట్టుకు రావడం ఆనవాయితీ వస్తున్నది దీంతో అనేకమంది భక్తులు తమ ఇష్ట దైవమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకోవడానికి వివిధ మార్గాల ద్వారా కొండగట్టు కు వస్తున్నారు. తమ ఇష్ట దైవమైన ఆంజనేయ స్వామి వారి దర్శించుకోవడానికి తీవ్రమైన ఎండలను లెక్కచేయకుండా వంద కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేస్తూ వస్తున్నారు. అయితే తీవ్రమైన ఎండల నేపథ్యంలో రోడ్డుపై భక్తులు నడవడానికి ఇబ్బంది పడుతుండడంతో మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన మిలటరీ శ్రీను అనే హనుమాన్ దీక్ష పరుదు తమ గ్రామం పరిధిలోని ఐదు కిలోమీటర్ల మేర కాలి నడకన వచ్చే హనుమాన్ దీక్ష స్వాములకు కాళ్లు కాలకుండా రోడ్డుపై గడ్డి వేశాడు. జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారిపై వి ఆర్ కె కళాశాల నుండి ఐదు కిలోమీటర్ల మేర వందలాది గడ్డి కట్టలు తీసుకొచ్చి భక్తులకు కాళ్లు కాలకుండా చేయడంతో సుదురా ప్రాంతాల నుండి కాలినడకన వచ్చిన హనుమాన్ దీక్ష స్వాములు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ గా హైమద్ అలి నియామకం

**కరీంనగర్, ఏప్రిల్ 18(నినాదం న్యూస్ ):**

కరీంనగర్ నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అయిన మహమ్మద్ హైమద్ అలీ ని నియమిస్తూ మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ నేడు నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలోఎన్ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ స్థాయి నుండి కార్యకర్తగా కొనసాగుతూ మైనారిటీల సమస్యలపై అవగాహన కలిగి ఉండడం పలు సందర్భంలో వారి సమస్యల కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలలో క్రియాశీలక బాధ్యత వహించడం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసి పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా కొనసాగిన హైమద్ అలీని ఈ బాధ్యత అప్పగించడం జరిగిందని డిసిసి అధ్యక్షులు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ , ట ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# గద్దర్ బిడ్డ వెన్నెలకు ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలి

## ప్రజాసంఘాల జేపీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ పూసాల సంపత్



**కరీంనగర్, ఏప్రిల్ 18(నినాదం న్యూస్ )**

గద్దర్ బిడ్డ వెన్నెలకు ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవులలో ప్రభుత్వం అవకాశం కల్పించాలి. గురువారం రోజున సంఘ కార్యాలయంలో ప్రజాసంఘాల జేపీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ కుసాల సంపత్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణం తర్వాత ఆయన పేరిట కళాకారులకు గద్దర్ అవార్డును ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం అర్హనీయమని రాజకీయంగా ఆయన బిడ్డ వెన్నెలను గుర్తించి గత అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ టికెట్టు కేటాయించినప్పటికీ ఆమె ఓటమిపాలైనప్పటికీ ప్రధానంగా పార్టీలో కేడర్లో గుర్తింపుని ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని రాష్ట్రంలో అనేక ప్రజా ఉద్యమాలు చేసిన గద్దర్ కుటుంబం మరి వారిని గుర్తిస్తున్నప్పటికీ రాజకీయంగా వెన్నెలను గుర్తింపనివ్వాలని ఇప్పటికైనా వెన్నెలను గౌరవ ముఖ్యమంత్రివర్యులు గుర్తించి ఎమ్మెల్సీ గాని లేదా ఏదైనా కార్పొరేషన్ పదవుల అవకాశం కల్పించాలన్నారు ఈ విలేకరుల సమావేశంలో రాపాల శంకర్ కాల్వ మల్లేశం జంగాలపల్లి మహేష్ తత్తర్లు పాల్గొన్నారు.

# లోకసభ అభ్యర్థులకు కేసిఆర్ దిశా నిర్దేశం




**కరీంనగర్, ఏప్రిల్ 18(నినాదం న్యూస్ ):**
లోక్ సభ ఎన్నికల ఖర్చుల నిమిత్తం నియమావళిని అనుసరించి అభ్యర్థులకు 95 లక్షల రూపాయల చెక్కులు అందించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారం, వ్యూహాలకు సంబంధించి సమగ్ర చర్చ. సమావేశానికి హాజరైన ఎంపీ అభ్యర్థులు, రాజ్యసభ ఎంపీలు, పార్టీ శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, జెడ్పీ చైర్మన్లు. రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయం. అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్ పై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి.

- **మంత్రి పొన్నం ప్రభాకర్**
- **లక్ష మెజారిటీ రావాలి**
- **హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ చార్జి ప్రణవ్**

**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :**
మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. హుజురాబాద్ లోని వెంకటసాయి గార్డెన్స్‌లో జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను ప్రతి మండల సమావేశానికి వస్తానని చెప్పారు. కార్యకర్తలు బూత్ లలో తిరగాలన్నారు. గ్రామాల్లో కార్యకర్తలే శక్తిమంతులని, ధైర్యంగా పోరాడాలి మెజారిటీ తేవాలని అభ్యర్థించారు. 10 సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ అధికారంలోఉండి ప్రజలకు ఏమీ చేయలేదని విమర్శించారు. ఏ గ్రామంలోకి వెళ్లి అయినా బండి సంజయ్ ఆ గ్రామానికి ఏమైనా చేశారా అని అడగాలని సూచించారు. నరేంద్ర మోడీ కి తెలంగాణ లో ఓట్లు అడిగే హక్కు ఉందా అని ప్రశ్నించారు. పదేండ్లలో ఒక్క విభజన హామీ అయిన అమలు చేశావా? అని ప్రధానిని అడిగారు. ఇల్లందకుంట రామయాలనికి బండి సంజయ్ ఏం చేశారని ప్రశ్నించారు. బూత్ లలో ఓట్లు తెచ్చుకున్న వారికే ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. తాను రాముడి భక్తుడినని వెల్లడించారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మీ బూత్ లో మీరే ఇన్ చార్జిలు, మీరే ఎమ్మెల్యేలు, మీరే ఎంపీలు అని కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ప్రతి బూత్ లో మెజారిటీ తీసుకురావాలని కోరారు. ప్రస్తుత ఎంపీ హుజూరాబాద్ కి ఏం చేశారు? అని ప్రశ్నించారు.

# అక్రమ మద్యం రవాణాపై గట్టి నిఘా




**జగిత్యాల, ఏప్రిల్ 18(నినాదం న్యూస్):** కేంద్ర ఎన్నికల కమీషన్ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినందున, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శాఖ 16 వ మార్చి 2024 నుండి 17 ఏప్రిల్ 2024 వరకు జిల్లలో మొత్తం 105 గుడుంబా నేరాలను గుర్తించి,నేరాలకు పాల్పడ్డ 17 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి, ఎ, సత్యనారాయణ తెలిపారు. గుడుంబా నేరాలలో (350) లీటర్ల గుడుంబాను స్వాదీనం చేసుకొని (21320) లీటర్ల బెల్లం పానకంను ద్వంసం చేయడం జరిగిందన్నారు. నేరాలకు ఉపయోగించిన 1వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. 5 అనధికార మద్యం దుకాణముల కేసులు నమోదు చేసి, ఇట్టి నేరాలు చేసిన 5 మందిని అరెస్ట్ చేసి 21.08 లీటర్ల లిక్కర్, 31.05 లీటర్ల బీరును సీజ్ చేయడం జరిగింది. ఇప్పటి వరకు సీజ్ చేసిన అక్రమ మద్యం విలువ, వాహనాల విలువ సుమారు రూ 24,80,945అని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి తెలిపారు. గుడుంబా తయారీ, సరఫరా, రవాణా, గంజాయి, అక్రమ మద్యం, అనధికార మద్యం దుకాణాల నిర్వహణ తదితర నేరాలను నియంత్రించుటకు ఎక్సైజ్ శాఖ లోని ఎన్ఫోర్మెంట్ టీం, జిల్లా టాస్క్ ఫోర్స్ మరియు స్టేషన్ సిబ్బంది రెవెన్యూ, పోలీసు శాఖ వారి సమన్వయంతో దాడులు జరుపబడతాయని, ఎవరైనా నేరాలకు పాలుపడినచో వారిపై చట్ట రీత్యా కఠినమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఎక్సైజ్ నేరాల ఫిర్యాదుల కొరకు జిల్లా ఎక్సైజ్ కార్యాలయ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 8019108768 నకు ఫోన్ చేసి తెలుపగలరు, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ 8712658823 జగిత్యాల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ 8712658824, ధర్మపురి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ 8712658825 %ఽ% మెట్ పల్లి ఎక్సైజ్ ఇనెక్టర్ 8712658826 లకి కూడా ప్రజలు తమ ఫిర్యాదులు తెలుపవచ్చని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి, ఎ, సత్యనారాయణ వెల్లడించారు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**మంథని టౌన్ ఏప్రిల్ 18 ( నినాదం న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెరిపే లక్ష్యంగా మంథని పట్టణంలోని 82వ బూత్ ముత్యాలమ్మ వాడలో మహా జన సంపర్క అభయాల్లో భాగంగా ఇంటింటికి బిజెపిని తీసుకెళ్లి ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పాన్ని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని మళ్ళీ నరేంద్ర మోడీని భారత దేశ ప్రధానమంత్రిగా నిలబెట్టుకోవాలని అభ్యర్థించడం జరిగింది.మంథని పట్టణ అధ్యక్షుడు సభాని సంతోష్ ముత్యాలమ్మ వాడ బూత్ అధ్యక్షుడు శ్రావణ్ బిజెపి సీనియర్ నాయకులు సత్య ప్రకాష్ బోగోజు శ్రీను లక్ష్మణ్ అశోక్ నరేష్ శేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి



**తొర్రూరు ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరూ అవసరార్థులను ఆదుకునే సేవా గుణాన్ని అలవర్చుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపకులు మంగళపల్లి హుస్సేన్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్య కారణంగా పరమపదించిన మంగళపల్లి (పల్ల) శంకర్ కుటుంబ సభ్యులను వారి నివాస గృహంలో పరామర్శించి 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ కుటుంబ పెద్ద పోతే కుటుంబం ఎన్ని రకాలుగా ఇబ్బందులు పడాల్సి ఉంటుందని... కుటుంబ పెద్దలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులందరూ మనోవేదనకు గురికావడమే కాకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్నవారికి తమకు చేతనైన సహాయం చేసే విధంగా సేవకుని అలవర్చుకోవాలని అన్నారు.

# బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ నేడు



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ ను పురస్కరించుకుని శుక్రవారం నాడు (ఏప్రిల్ 19న) ఖమ్మం పట్టణానికి వస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ర్యాలీకి అధిక సంఖ్య లో హాజరై జయప్రదం చేయాలని పార్టీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోడీ జీని మూడో సారి ప్రధానిగా చేయాలని ఉవ్విళ్ళూరుతున్న ప్రజల ఆకాంక్షకు తగినట్లు ర్యాలీ కోసం భారీ ఏర్పాటుచేసినట్టు పార్టీ అభ్యర్థి వినోద్ రావు ఖమ్మంలో తన క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఉదయం నామినేషన్ ప్రక్రియ ఉంటుందని, సాయంత్రం 2.30 నుంచి జరిగే ర్యాలీలో పాల్గొందుకు రాజ్ నాథ్ ప్రత్యేక ఛాపర్ లో ఖమ్మం వస్తున్నారని తెలిపారు. సర్దార్ పటేల్ స్టేడియం దగ్గర ప్రారంభమయ్యే ర్యాలీ టూ టౌన్ పోలీస్ స్టేషన్, జడ్ పీ సెంటర్, మయూరి సెంటర్ మీదుగా పెవిలియన్ గ్రౌండ్ కు చేరుకుంటుందని చెప్పారు. ఇందుకోసం రెండు వేల మందితో కళాబృందాలు పాల్గొంటాయని చెప్పారు. జడ్ పీ సెంటర్, మయూరి సెంటర్ లలో రాజ్ నాథ్ సింగ్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని వెల్లడించారు. రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, తమిళనాడు–కర్ణాటక రాష్ట్రాల బీజేపీ కో–ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్చార్ మార్తినేని ధర్మారావు, పార్లమెంట్ ప్రభారీ శ్రీకాంత్, కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ గారు, భద్రాద్రి–కొత్తగూడెం అధ్యక్షులు రంగా కిరణ్ గారు తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు.ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో నిన్నటి వరకూ తన పర్యటనలు పూర్తయ్యాయని, ప్రజలు బీజేపీకి విస్పష్టంగా నీరాజనం పలుకుతున్నారని వినోద్ రావు చెప్పారు. గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం నరేంద్ర మోడీ గారు మాత్రమే అధినేతగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఆయన ప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పెరిగిన దేశ ప్రతిష్ట, అయిదు వందల సంవత్సరాలనుండి పరిష్కారం కానీ అయోధ్య రామమందిరం నిర్మాణం, ఇతర అన్ని విషయాలను ప్రజలందరూ పరిగణనలోకి తీసుకుని ఒక నిచ్చితాభిప్రాయానికి వచ్చారని అయన తెలిపారు. దేశం రామ రాజ్యంగా ఉండాలన్న , అభివృద్ధిలో ఇంకా ముందుకు సాగాలన్న రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ గారి సారధ్యంలోని బీజేపీ కి ఓటు వేయాలని ఖమ్మం ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు.

## దాహార్తి తీర్చుకునేందుకు వెళ్లి..

### ప్రమాదవశాత్తు బావిలో పడి బాలిక మృతి



**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** దాహార్తి తీర్చుకునేందుకు వెళ్లి..ప్రమాదవశాత్తు బావిలో నీట మునిగి బాలిక మృతి చెందింది. స్థానికుల వివరాల ప్రకారం..నెల్లూరు జిల్లా కందుకూరు వాస్తవ్యులైన దేవరకొండ శ్రీనివాస్ తన భార్య, కూతురు దేవరకొండ పార్వతితో బతుకుదెరువు కోసం 13 ఏళ్ల క్రితం వీణవంక మండలంలోని గంగారము గ్రామానికి వచ్చారు.గ్రామ శివారులో బాతులు పెంచుకుంటున్నారు. ఈ క్రమంలో బాతులు మేపుతుండగా దేవరకొండ పార్వతి (13) దాహం తీర్చుకునేందుకు దగ్గరలోని గూడెపు తిరుపతి రెడ్డి వ్యవసాయ బావిలో మంచినీళ్లు తాగుటకు వెళ్లింది. ప్రమాదవశాత్తు బావిలో నీట మునిగి ప్రాణం కోల్పోయింది. మృతురాలి తండ్రి దేవరకొండ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పోలీసులు గురువారం తెలిపారు.

## సర్వీస్ వీల్ కేర్ ప్రారంభోత్సవం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 ( నినాదం న్యూస్** అన్ని రకాల కారుల సర్వీస్ ను చేయడంలో వినియోగదారుల మన్ననలను పొందాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ జాతీయ రహదారి 65 రోడ్ లో నిర్వాహకులు దారపునేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీ సాయి గ్లోబల్ మల్టీ బ్రాండ్ సర్వీసెస్ వీల్ కేర్ మారుతి సుజుకి ఆథరైజ్డ్ రెండో బ్రాంచ్ ను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిర్వాకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ మారుతి కార్ల సర్వీస్ రంగంలో పట్టణంలో 24 సంవత్సరాలకు ఒక ప్రత్యేకతను సాధించామని అలాగే మారుతి సుజుకి ఆథరైజ్ సర్వీస్ సెంటర్ రెండో బ్రాంచ్ ని ఏర్పాటు చేసినందుకు సంతోషిస్తున్నామని వినియోదారులు తమను ఎప్పటిలానే ఆదరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పీ జి, రవి, సీఐ రాజశేఖర్, ఉన్నం సత్యనారాయణ, బాలాజీ నాయక్, శంకర్ చౌదరి, గుడిపూడి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు..

**-ఖానాపురం నుండి కాంగ్రెస్లో చేరికలు...**

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...**

**కోదాడ,ఏప్రిల్ 18(నినాదం న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి నాయకులు తమ పార్టీలోకి చేరుతున్నారని పార్టీలోకి చెరిన వారికి ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా సమచితస్థానం కల్పిస్తామని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఖానాపురం గ్రామ మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, సీనియర్ నాయకులు కనగాల లక్ష్మయ్యను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ... అనంతగిరి మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# నమ్మకద్రోహులకు ప్రజలే బుద్ధి చెప్తారు

## -జడ్పీటిసిలు అనురాధ పత్యానాయక్, జర్పుల దశరథ్ నాయక్



**మహేశ్వరం, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు, ఆచరణకు సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని ఆమనగల్ జడ్పిటిసి అనురాధపత్యా నాయక్, కడ్తాల్ జడ్పిటిసి దశరథ్ నాయక్ ధ్వజమెత్తారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి సాధారణ సగటు మనిషి జీవన విధానంపై ఎంతో ప్రభావం చూపుతోందని తెలిపారు. రాష్ట్రంలో త్రాగునీటికి, సాగునీటికి ఒకపక్క ఇబ్బందులు తలెత్తుతుంటే వాటిని పట్టించుకోకుండా ప్రతిపక్ష పార్టీలపై బురద జల్లే ప్రధాన ఎజెండాతో మాయమాటలు చెప్పి కాలం కొనసాగి స్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలలో పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థులు లేక బీఆర్ఎస్ పార్టీ లోని మెజారిటీ అభ్యర్థులను బెదిరించి, మభ్యపెట్టి మాయ మాటలు చెప్పి కాంగ్రెస్,బిజెపి పార్టీ తరఫున అభ్యర్థులుగా ప్రకటించుకోవడం వారి నీచ రాజకీయాలకు నాంది అని తెలిపారు. అబద్ధపు మాటలు చెప్పి, ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీని, కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉండి తెలంగాణలో పది పైసల పని చేయని బిజెపి పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ తరఫున అనేక పదవులు అనుభవించి, బీఆర్ఎస్ పార్టీకి నమ్మకద్రోహం చేసి వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీలు మారి కాంగ్రెస్,బిజెపి పార్టీ తరఫున పార్లమెంటు అభ్యర్థులగా పోటీ చేస్తున్న వారికి ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ వైసీపీ ఆనంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి, వెల్దండ మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్,బీఆర్ఎస్ పార్టీ ఆమనగల్ మున్సిపల్ కన్వీనర్ పత్యానాయక్,మాజీ సర్పంచ్ సోనాశ్రీను నాయక్, మార్కెట్ డైరెక్టర్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ పరీక్ష ఫలితాల్లో 627 ర్యాంకు సాధించిన శృతి



**మహేశ్వరం, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్)**
జటోత్ శృతి యు.పి.పి.ఎస్.సి విడుదల చేసిన ఫలితాల్లో 985 వ ర్యాంక్ సాధించడం జరిగింది. ఐ ఐ టీ బాంబే లో ఇంజనీరింగ్ పూర్తి చేసి తరువాత ఢిల్లీ లో కోచింగ్ తీసుకో వడం జరిగింది. రోజుకు 12 నుండి 14 గంటలు ఏకాగ్రతతో చదవడం , తల్లి దండ్రుల ప్రోత్సాహంతో ఈ విజయం సాధ్యమైందని శృతి తెలిపారు. తండ్రి జాటోత్ వెంకట్ నాయక్ శంషాబాద్ విమానాశ్ర యంలో సీనియర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. తల్లి శ్రీమతి అనుష బాయి ప్రముఖ గాయకురాలు, బంజార సంఘం బడంగపేట్ ఉపాధ్య క్షురాలు. ఒక చెల్లి అనంతపురం లో ఇంజనీరింగ్ చదువుతున్నారు. శృతికి , వారి తల్లి దండ్రులకు బంజార సంఘం బడంగపెట్ వారు అభినందించి,శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి రాక

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో,ఏప్రిల్ 18(నినాదం న్యూస్ ):** శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి రానున్నారు. సిఎం రాక సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు . ఆయన పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ గురువారం సిఎం పాల్గొనే సభా ప్రాంగణం, ర్యాలీ జరిగే రూట్ ఏర్పాటులు పరిశీలించారు.బందోస్తు సంబంధించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా బృందావన్ గార్డెన్స్ నందు బందోబస్తు కి వచ్చిన సిబ్బందికి ఎస్పీ బందోబస్తు సూచనలు జారీచేశారు . ముఖ్య మంత్రి గారి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారుల సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ %్గూా% చిత్తరంజన్, అదనపు ఎస్పీ రాములు, ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ బాలకోటి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసీతారాములోరికి పట్టాభిషేకం



**అల్వాల్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):**
శ్రీ సీతారామ కీర్తన సంఘం అల్వాల్ వారిచే నిర్వహించబడుతున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ రాములవారికి పట్టాభిషేకం గావించారు. సాయంత్రం అన్న ప్రసాద వితరణ కు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరంకుశ మాధవ్, రామచంద్రరావు, కృష్ణారెడ్డి, సంఘ సభ్యులు కే రవి, నాగరాజ్, రామ్ సింగ్,నాగి, అరవింద్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## మద్దిగట్ల వద్ద కారు దగ్ధం



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో , ఏప్రిల్ 18(నినాదం న్యూస్):** భూత్పుర్ మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామ శివారులో గురువారం ఒక్క కారు మంటల్లో చిక్కుకుని దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. భూత్పూర్ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా ఘనపూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ దవాఖాన లో పనిచేస్తున్న సూపర్ డెంట్ కిషోర్, ఆయన తోపాటు సిబ్బంది తో కలసి విధులు ముగించుకుని తిరిగి మహబూబ్ నగర్ కు కారులో బయలు దేరారు . మద్దిగట్ల శివరులోకి రాగానే తీవ్ర ఎండ దాటికి వ్యాగానర్ కార్ లో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధం అయింది. మంటలు అంటుకుంటున్న విషయాన్ని పసిగట్టి కారులో నుంచి దిగిపోవడంతో ఈ సంఘటనలో ఎ లాంటి ప్రమాదం జరగలేదని ఎస్ఐ తెలిపారు.

## పాప గుడ్డుకి ప్రమాదవశాత్తు గుచ్చు కున్న పిన్నీసు



**పాలేరు ఏప్రిల్ 18(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామానికి చెందిన వాకుదాని.పూజిత అనే చిన్నారికి గురువారం ప్రమాదవశాత్తు కనుగుడ్డుకి పిన్నిసు గుచ్చుకున్నది.దీనితో కుటుంబ సభ్యులు పాపను ఆసుపత్రికి తరలించారు.దీనితో డాక్టర్లు తల్లిదండ్రులు పిల్లలు పట్ల జాగ్రత్త వహించి , పిల్లలకు ప్రమాద కర వస్తువులను దూరంగా ఉంచాల న్నారు. ఊహించని ప్రమాదలకు గురి అవుతారనీ హెచ్చరించారు.

## రాయి సైదులు మరణం సిపిఎం పార్టీకి తీరనిలోటు




**మునగాల, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని నేలమర్రి గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ రాయి సైదులు (76) మరణం సిపిఎం పార్టీకి, వారి కుటుంబానికి తీరనిలోటని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య అన్నారు. గురువారం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రాయి సైదులు మృతదేహంపై ఎర్రజెండాను కప్పి వారికి విప్లవ జోహార్లు అర్పిస్తూ... ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య మాట్లాడుతూ... సైదులు చిన్నతనము నుండి ఎర్రజెండా నాయకత్వాన జరిగిన ప్రజా పోరాటాలో చురుకైన కార్యకర్తగా ప్రజాలను కదిలించడంలో రైతు కూలీలను మమేకం చేస్తూ పోరాట ఉద్యమాలలో నీతిగా నిజాయితీగా ఉంటూ నాయకత్వాన్ని అండదండలనిస్తూ వారిని కాపాడుకోవడంలో ఘనమైన పాత్ర పోషించాడని వారి మరణం సిపిఎం పార్టీకి తీరనిలోటు అని అన్నారు. రాయి సైదులుకు ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుర్లు, ఉన్నారు, సైదులుకు విప్లవ జోహార్లు అర్పిస్తూ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి,మామిడి గోపయ్య, సిపిఎం పార్టీ గ్రామ శాఖ కన్వీనర్ బట్టి పల్లి ఉపేందర్, శాఖ కార్యదర్శులు బచ్చలకూర సుధాకర్, జలగం జీడయ్య, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూర సికిందర్, బి గోవర్ధన్, కె రాములు,ఆర్ వెంకటరత్నం,బి గురవయ్య, ఆర్ రాజశేఖర్,ఆర్ నాగేశ్వరరావు,ఆర్ శ్రీను, వి నరసయ్య, కె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ స్వామి మందిర ప్రథమ వార్షికోత్సవాలు



**అల్వాల్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):**
133 డివిజన్ మచ్చ బొల్లారం లోని శాన్వి ఫ్రై డ్ హెూమ్స్ సీతారామ స్వామి మందిరం ప్రతిమ వార్షిక ఉత్సవం గురువారం తో ముగి సాయి మూడు రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు ఆఖరి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి మహా పూర్ణాహుతి గావించారు. సాయంత్రం స్వామివారి కి పూలాభిషేకంతో బ్రహ్మోత్సవాల కు ముగింపు పలికారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వశిష్టులు పవన్ కుమార్ కన్స్ట్రక్షన్ యజమాని కృష్ణారెడ్డి దంపతులు, భూమి యజమానులు మహేష్ కుమార్ దంపతులు విలాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# చిట్యాల టెయిల్ పాండ్ ఇన్ టేక్ వెల్‌లో సమస్యలు రాకుండా చూసుకోవాలి

## -రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా



**నల్గొండ బ్యూరో ఏప్రిల్ 18( నినాదం న్యూస్):** అడవి దేవులపల్లి మండలం చిట్యాల టెయిల్ పాండ్ వద్ద ఉన్న ఇన్ టేక్ వెల్ నుండి నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు సరఫరా చేస్తున్న తాగునీటి విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన అడవిదేవులపల్లి మండలం చిట్యాల వద్ద ఉన్న టెయిల్ పాండ్ ఇన్ టేక్ వెల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ తాగునీటికి పరిస్థితిని పరిశీలించారు.ఇన్ టేక్ వెల్ లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న తాగునీరు, భవిష్యత్తులో అవసరమయ్యే తాగునీరు తదితర విషయాలను అధికారులతో చర్చించారు . వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటికి సమస్యలు ఉత్పన్నం కాకుండా తాగునీటి పంపులను ప్రస్తుతం ఉన్న నీటిమట్టానికంటే మరో 10 ఫీట్లు కిందికి దించాలని ఆయన అధికారులకు సూచించారు .ప్రస్తుతం ఉన్న నీటితో తాగు నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేదని, 90 ఎమ్ ఎల్ డి నీటిని మిర్యాలగూడ నియోజకవర్గంలోని గ్రామాలు మున్సిపాలిటీకి తాగునీరు వస్తుందని, అదేవిధంగా మరో 60 ఎంఎల్ డి నీరు సూర్యాపేటకు వస్తుందని అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉన్న నీటిని సక్రమంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ చెప్పారుఅనంతరం ఆయన ఉదయ సముద్రం రిజర్వాయర్ ను తనిఖీ చేసి అక్కడ తాగు నీటి పరిస్థితిని పరిశీలించారు. అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి ఉదయ సముద్రానికి నీటిని విడుదల చేయగా పాయింట్ .54 టీఎంసీ నుండి 1.05 టీఎంసీలకు నీరు పెరిగిందని మూడు నెలలకు సరిపడే తాగునీరు ఉందని జూలై వరకు ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలిపారు.మిషన్ భగీరథ ఇంట్రా సమస్యలు ,బల్క్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. ఇంట్రా సమస్యలకు తావు లేకుండా, రోజువారి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం వేసవిలో తాగునీటి సరఫరాకు గాను వేసవి ప్రణాళికలో భాగంగా తాగునీటి సమస్యలు వస్తే ఎదుర్కొనేందుకుగాను అన్ని ఇంట్రా సబ్ డివిజన్ల వద్ద మూడు పంప్ సెట్ లను అదనంగా సిద్ధంగా ఉంచినట్లు ఆయన తెలిపారు.

ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచందర్, రాష్ట్ర మిషన్ భగీరథ ఈఎన్ సి కృపాకర్ రెడ్డి, సీఈ చెన్నారెడ్డి, మిషన్ భగీరథ జిల్లా ఎస్ ఈ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ఎన్‌ఎఫ్‌హెచ్‌సీ సేవలు అభినందనీయం




**కేసముద్రం, ఏప్రిల్ 18, (నినాదం న్యూస్):**ఎన్ ఎఫ్ హెచ్ సి సేవలు అభినందనీయం అని మండల నోడల్ హెచ్ఎం కొత్త జగన్మోహన్ రెడ్డి అన్నారు.నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా గురువారం కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్ లో విద్యార్థులకు పాలిటెక్నిక్ పుస్తకాల పంపిణి చేసి ప్రేరణ సదస్సు నిర్వహించా రు.నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్–మిషన్ విద్య విజ్ఞాన్ ప్రాజెక్ట్ సేవలో భాగంగా విద్యార్థులకు పాలిటెక్నిక్ పుస్తకాలు, ప్రేరణ,కెరీర్ గైడెన్స్,ఐఐటీ జెఈఈ ఎంట్రన్స్ పై పాఠశాల ప్రధానోపాధ్యా యుడు కొత్త జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ అశోక్ పరికిపండ్ల ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ఎన్.ఎఫ్. హెచ్.సి. ఫౌండే షన్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూ టివ్ ఇస్లావత్ సుమన్, అధ్వర్యంలో మిషన్ విద్య విజ్ఞాన్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సుమన్ మాట్లాడుతూ విద్య, జీవితంలో పెట్టుకోవాల్సిన టార్గెట్స్ పైన శ్రద్ధ చూపడం విద్యార్థుల యుక్త వయస్సులో చాలా ముఖ్యం అని, ఒక నిర్దిష్టమైన గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని నిరంతరం ప్రయత్నం చేసినప్పుడే జీవితాన్ని అందంగా, ఆదర్శంగా మలుచుకోవచ్చు అని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల, తల్లితండ్రుల మాటలు తప్పకుండా వినాలని అన్నారు. దీంతో పాటు విద్యార్థులకు ఐఐటీ జెఈ ఈ జూనియర్ కాలేజీ, పాలిటెక్నిక్ పరీక్షలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఎప్పుడు చేయూతగ ఉంటుందని, ఎప్పుడు ఏలాంటి సహకారం కావాలన్న తమ ఫౌండేషన్ సెల్ నెంబర్ 78927 82387 ను సంప్రదించాలని తెలిపారు.ప్రధానోపాధ్యాయుడు కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..కృషి, పట్టుదలతో శ్రమించి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడావత్ మోహన్, సీనియర్ రీసెర్చ్ ఇంజనీర్, ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థి సూచన మేరకు ఇచ్చిన పుస్తకాలను సద్వినియోగం చేసుకొని, అలాగే ప్రోగ్రాం కి వచ్చిన ఫౌండేషన్ సభ్యులు ఇచ్చిన సూచనలు, సలహాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించా లని విద్యార్థులకు సూచించారు.

# ప్రతి ఒక్కరూ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉంది



**కరీంనగర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్ ):**
రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ఈరోజు నగరంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూర్ శాసన సభ్యులు కవ్వం పల్లి సత్యనారాయణ , చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం , కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మార్నింగ్ వాక్ చేస్తూ, వాకర్సును కలుస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయమని కోరుతూ,ఎన్నికల ప్రచారం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా మిత్రులతో మాట్లాడుతూ,దేశంలో ప్రజాస్వామ్యం ఇబ్బందుల్లో ఉందని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు.పది సంవత్సరాల బిజెపి, బిఆర్ఎస్ పాలనలో కొత్తగా ఏర్పడ్డ,తెలంగాణ రాష్ట్రానికి ఏమైనా ఇచ్చినార, విభజన హామీలను అమలు చేయని బిజెపి ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రాన్ని పార్లమెంటు తలుపులు మూసి ఏర్పాటు చేశారని చెప్పిన నరేంద్ర మోడీ, ఈరోజు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు,నరేంద్ర మోడీ అమరవీరులను ,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కించపరిచినారు. హిందూ భక్తుడిని అని చెప్పుకుంటున్న బండి సంజయ్ ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ దేవాలయాలైన వేములవాడ, కొండ గట్టు ,ధర్మపురి ,కాళేశ్వరం దేవాల యాలకు ఎందుకు ఒక్క రూపాయి కూడా తీసుకురాలేక పోయారని ప్రశ్నిస్తున్న. మేము కూడా రాముడి భక్తులం నిన్న శ్రీరామనవమిని ఘనం గా నిర్వహించినాము, శ్రీరాముడు అందరివాడు, ఆగస్టు 15 తర్వాత రైతు రుణమాఫీతో పాటు ఇంకా మిగిలి ఉన్న హామీలను అమలుపరిచేలా చర్యలు తీసుకుంటాం. నేను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న ప్పుడు తిరుపతికి వారానికి రెండు రోజుల రైలు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే, దీన్ని రోజువారిగా చేయించలేని దద్దమ్మ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ,వినోద్ కుమార్.

# కాంగ్రెస్ నాయకులను అడ్డుకుంటాం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 ( నినాదం న్యూస్) :**

మాదిగల తో పెట్టుకుంటే రేవంత్ రెడ్డికి పతనం తప్పదని ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మందకృష్ణ మాదిగ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు . లోక్ సభ ఎన్నికలలో ఎస్సీ రిజర్వేషన్ సీట్లను తక్షణమే మాదిగలకు కేటాయించాలని తెలిపారు. లేకుంటే మాదిగ పల్లెలలో కాంగ్రెస్ నాయకులను అడుగడుగునా అడ్డుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్పి జాతీయ నాయకులు చిన్న శ్రీరాములు, రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి, వెంకన్న, నవీన్, నాయకులు పాల్గొన్నారు.

# నల్గొండ పార్లమెంటు ఎన్నికల ఎస్సీ సెల్ ఇంచార్జ్ గా నర్సింగ్ వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ,ఏప్రిల్ 18(నినాదం న్యూస్):**

నల్గొండ పార్లమెంటు ఎన్నికల ఎస్సీ సెల్ ఇంచార్జ్ గా నర్సింగ్ వెంకటేశ్వర్లు ను నియమించినట్లు అధికారిక ప్రకటన వెలువడింది.ఈ సందర్భంగా నర్సింగ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో సీనియర్ దళిత కాంగ్రెస్ నాయకుడిగా ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడిగా ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నా సేవలను గుర్తించి నల్గొండ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం గారికి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి,మంత్రులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి,పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ లకు ,ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.పార్లమెంట్ ఎన్నికలలో రఘువీర్ రెడ్డి కి అత్యధిక మెజారిటీ కొరకు నాపై పెట్టిన భాద్యతను పార్లమెంటు పరిధిలోని దళిత కాంగ్రెస్ శ్రేణులను చైతన్య పరచి పని చేస్తానని తెలిపారు.

# ఏంపి స్థానానికి మొదటి రోజు రెండు నామినేషన్లు దాఖలు




**కరీంనగర్, ఏప్రిల్ 18(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ ఎంపీ స్థానానికి గురువారం రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. కరీంనగర్ లోని విద్యానగర్ కు చెందిన కోట శ్యాం కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా ఎంపి స్థానానికి పోటీ చేసేందుకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పమేలా సత్పతికి నామినేషన్ పత్రాలు అందజేశారు. అలాగే గంగాధర్ మండలం గట్టుబూత్కూరు గ్రామానికి చెందిన పొత్తూరి రాజేందర్ ఎంపీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు.